ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 82 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 4 జులై 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## కేసీఆర్‌కు అస్వస్థత

**సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స**

**వైద్యులు, అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అత్యుత్తమ చికిత్స అందించాలని ముఖ్యమంత్రి ఆదేశం**

**కేసీఆర్ త్వరగా ప్రజా జీవితంలోకి తిరిగి రావాలన్న బండి సంజయ్**

హైదరాబాద్ జూలై 3 (ప్రభాత ఉదయం)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం నాడు యశోద ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన వెంట ఆయన భార్య శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ఉన్నారు. కేసీఆర్ గతంలోనూ యశోద ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడం తెలిసిందే. అంతేకాకుండా, గత నెలలో కేసీఆర్ ఏఐజీ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు. అప్పుడు వరుసగా రెండు రోజుల పాటు పరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లారు. ఏఐజీ ఆసుపత్రిలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు ..మిగతా 2లో

# పెట్టుబడులకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం



కేసి తాండ గ్రామ పంచాయతీ పరిధిలో మలబార్ గోల్డ్ డైమండ్ లిమిటెడ్ యూనిట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం**

**మలబార్ గోల్డ్ డైమండ్ లిమిటెడ్ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (మహేశ్వరం), జూలై 3 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు నిలయంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిధిలోని కేసి తాండ గ్రామ పంచాయతీ పరిధిలో మలబార్ గోల్డ్ డైమండ్ లిమిటెడ్ యూనిట్ ప్రారంభోత్సవంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13 దేశాలలో 4 వందలకు పైగా బ్రాంచీలతో ఐదవ అతిపెద్ద మలబార్ గ్రూపును ఈ ప్రాంతం లో ని మహేశ్వరంలో నిర్మించడం ఈ ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు ..మిగతా 2లో

## నన్ను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా

**తెలంగాణ బీజేపీ చీఫ్ వార్నింగ్!**

హైదరాబాద్ జూలై 3 (ప్రభాత ఉదయం)

పార్టీ సిద్ధాంతాల మీద పోరాటం చేసే సత్తా తనకు ఉందని, తానో ఫైర్ బ్రాండ్ అని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు అన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఇన్నోసెంట్ అని తనపై జరుగుతున్న ప్రచారం పై స్పందించారు. ఆయన మాట్లాడుతూ ‘ తనకంటే ఫైర్ బ్రాండ్ ఎవరూ లేరన్నారు. చొక్కా గుండీలు విప్పి బూతులు మాట్లాడితేనే అగ్రెసివ్ లీడర్ కాదని’ పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది రాజ కిరీటం కాదని, ఒక బాధ్యత అని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకు రావడమే తన లక్ష్యం అని పేర్కొన్నారు.



## బీఆర్ఎస్ నేతలు బనకచర్లపై చర్చకు సిద్ధం కండి

**కేసీఆర్, కిషన్ రెడ్డిది ఫెవికాల్ బంధం: మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ జూలై 3 (ప్రభాత ఉదయం)

బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిది ఫెవికాల్ బంధమని, ఇది జగమెరిగిన సత్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు(టీపీసీసీ) మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని ..మిగతా 2లో




## వినియోగదారులకు పారదర్శకమైన సేవలు అందిస్తాం

**సిఎండి ముషారఫ్ ఫరూఖీ**

**హెచ్ టి విద్యుత్ కనెక్షన్ల జారీ మరింత సులభం..**

హైదరాబాద్, జులై 3(ప్రభాత ఉదయం)

తమ వినియోగదారులకు సమర్థవంతమైన, పారదర్శక మైన సేవలను అందిస్తున్నామని టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి సిఎండి ముషారఫ్ ఫరూఖీ అన్నారు. 33 కేవీ కొత్త హెచ్‌టీ సర్వీసు దరఖాస్తుల కోసం ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేసిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.ఈ విధానంలో ముందుగా నూతన హెచ్ టీ సర్వీసుకు దరఖాస్తు చేసిన తరువాత హైటెన్షన్ కన్స్యూమర్ సర్వీస్ కనెక్షన్,సిస్టమ్ జీఐఎస్ కోఆర్డినేట్లను సేకరించి ఆ వివరాలను ఎస్ఏఎస్ఏ యాప్ ద్వారా డైరెక్ట్ గా సంస్థ ప్రధాన కార్యాలయంలోని చీఫ్ ఇంజినీర్ కమర్షియల్ కు పంపుతుందన్నారు.ఈ సమాచారం కార్పొరేట్ ఆఫీస్ కు అందగానే యాప్ ద్వారా నేరుగా ఎస్టిమేట్ రూపొందించబ డుతుందన్నారు.ఎస్టిమేట్ ఆమోదం తర్వాత డిమాండ్ నోటీసు ఆటోమేటిక్గా జనరేట్



అవుతుందని,ఆ వివరాలు వినియోగదారుడికి మెసేజ్,ఈమెయిల్ ద్వారా పంపబడతాయన్నారు.ఆటో ఎస్టిమేట్ ఆమోదం అయిన విషయాన్ని సంబంధిత ఏడీఈ డీఈ,ఎస్ఈ ఆపరేషన్ సిబ్బందికి ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయబడుతుందన్నారు.ఈ సింగల్ విండో పద్ధతిలో జరిగే ఈ ప్రక్రియ వలన అతి తక్కువ సమయంలో అన్ని అనుమతులు జారీ అవుతాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లుల సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఫ్యూచర్ సిటీ,పరిశ్రమల విస్తరణ వంటి వివిధ అభివృద్ధి పనుల వలన ముఖ్యంగా తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందన్నారు.కొత్త పరిశ్రమలు ఏర్పాటుదారులు,సాఫ్ట్వేర్ సంతల యాజమాన్యాలకు హెచ్‌టీ కనెక్షన్లు మరింత సులభంగా అందించేందుకు సంస్థ ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్వేర్ సిస్టం ను అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఔత్సహిక పారిశ్రామికవేత్తలు ఈ విధానంలో నేరుగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దరఖాస్తులు నేరుగా ప్రధాన కార్యాలయానికి వస్తాయని వాటిని పరిశీలించిన ఉన్నతాధికారులు కనెక్షన్ కు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి ఆ వివరాలను సంబంధిత యాజమాన్యాలకు మెయిల్ రూపంలో అందజేయబడతాయన్నారు.ఈ విధానంతో యావత్ ప్రక్రియ ఎంతో పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయబడి ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు.

## ఘన దేశంలో మోడీకి అత్యున్నత పౌర పురస్కారం



**మోదీ వ్యాఖ్యలకు ఘనా పార్లమెంట్ ఆశ్చర్యం**

**ఘనా పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోదీ**

ఘనా, జూలై 3 ప్రభాత ఉదయం

భారత్ బలంగా ఉంటే మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచానికి దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో 2500 రాజకీయ పార్టీలు ఉన్నాయని మోదీ చెప్పగానే పార్లమెంట్‌లోని సభ్యులంతా ఆశ్చర్యంతో నవ్వులు చిందించారు. మళ్లీ చెబుతున్నా అంటూ భారత్ లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, అది ప్రజలను ఏకం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే గౌరవానికి మద్దతు ఇస్తుందని, మానవ హక్కులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ‘ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ కాదు. అది మా ప్రాథమిక విలువల్లో ఒక భాగం. వివిధ రాష్ట్రాలను 20 విభిన్న ..మిగతా 2లో

# పెట్టుబడులకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి...

పెరుగుతాయని ఆయన తెలిపారు. 30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీ అతిపెద్ద నగరాన్ని నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో సైబరాబాద్ నగరాన్ని చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి నిర్మించగా, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో భారత్ సిటీ నిర్మాణ పనులను నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆ పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాలకు పోటీపడి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఎంతో అణువుగా ఉంటుందని వివిధ రకాల పారిశ్రామికవేత్తలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన కోరారు. పెట్టుబడుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పులు ఉండవని అన్నారు. 2750 మందితో స్కిల్ వర్కర్స్ తో మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించి రీసెర్చ్ డెవలప్మెంట్ ను ఒకే చోట డిజైన్ ప్యూరిఫికేషన్, మ్యానుఫ్యాక్చరింగ్ చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ప్రాంత వాసులకు మలబార్ గోల్డ్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన మలబార్ గోల్డ్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ అబ్దుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రఘుమారెడ్డి, సునీత ఆంధ్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్, బంగారు గల్ల లాజర్, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, కూన యాదయ్య, మాజీ సర్పంచులు కంది రమేష్, వట్టెల మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ బురమోని నరసింహా యాదవ్, పోతర్ల సాంబయ్య, ఇంద్రకంటి నరసింహా గౌడ్, విజయ్, రమేష్, మద్ది కరుణాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ దేశాల మలబార్ గోల్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఘన దేశంలో మోడీకి
# అత్యున్నత పౌర పురస్కారం

మొదటి పేజీ తరువాయి...

పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయి. భారత్‌కు వచ్చిన వారందరినీ మా దేశ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించడానికి అదే కారణం. ఇదే స్ఫూర్తి వల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా సులభంగా కలిసిపోతారు'అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత ఘనా పార్లమెంటే స్పీకర్ అల్బన్ కింగ్స్‌ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా మోదీ చెప్పిన 2,500 రాజకీయ పార్టీలు అనే పదాన్ని రిపీట్ చేశారు. మోదీతో సహా పార్లమెంట్‌లో ఉన్న అందరూ మళ్లీ నవ్వారు.

### 'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి బలమైన స్తంభంలాంటిదని మోదీ చెప్పారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ పాలనలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణల కోసం పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం, గ్లోబల్ సౌత్ ఎదుగుదల, మారుతున్న జనాభా, ప్రపంచ వేగం ,స్థాయికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, మంచి పాలన కారణంగా త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని తిరిగి ఉంచారని పేర్కొన్నారు. గత ఏడాది వరుసగా మూడోసారి ఒకే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు

రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రమానీ, ప్రధాని మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఘనా తర్వాత గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్లారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

## బీఆర్ఎస్ నేతలు
# బనకచర్లపై చర్చకు సిద్ధం కండి

మొదటి పేజీ తరువాయి...



తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫాంహౌజ్ నుంచి కేసీఆర్ ఆదేశాలు ఇస్తే ఆయన డైరెక్షన్‌లోనే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రాజెక్టులను కిషన్ రెడ్డి కావాలనే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందనే కుట్రలు చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. హరీష్ రావు బనకచర్ల గురించి ఏదేదో మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో ఈ అంశంపై చర్చకు సిద్ధం కావాలని, సీఎం రేవంత్ చాలెంజ్ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నేతలు బనకచర్లపై సిద్ధం కండి అని మహేష్ సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ పెడుదాం. ఆధారాలతో సీఎం రేవంత్ బనకచర్లపై అన్నీ బయటపెడుతారు. కేసీఆర్, హరీస్ రావు నీటి వాటాల విషయంలో రాజీ పడ్డారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రండి.. నాడు ఏమీ చేయలేక ఇప్పుడు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు' అని టీపీసీసీ చీఫ్ ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ పార్టీ పని అయిపోతుందని కిషన్ రెడ్డి పదేళ్లుగా అడ్డుకుంటూనే ఉన్నారని మహేష్ గౌడ్ ఆరోపించారు. నాడు చంద్రబాబు, జగన్‌తో చెట్టాపట్టాలు వేసుకొని తిరిగింది కేసీఆర్ కాదా అని ఆయన విమర్శించారు. రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబుతో దోస్తీ చేసింది కేసీఆర్ కాదా అని నిలదీశారు. అబద్ధాలు మాట్లాడి ప్రజలను మాయ చేసే పనిలో హరీష్ రావు ఉన్నారన్నారు. ప్రజలు నిజాలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



### కేటీఆర్, హరీశ్ రావు కాదు..
# కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు**

**కేసీఆర్ అసెంబ్లీకి వస్తేనే చర్చకు సిద్ధమని స్పష్టీకరణ**

**కేటీఆర్, హరీశ్ రావులను తాము లెక్కలోకి తీసుకోబోమని వ్యాఖ్య**

**హరీశ్ రావు కేవలం ఎమ్మెల్యే మాత్రమేనని ఎద్దేవా**

హైదరాబాద్ జూలై 3 (ప్రభాత ఉదయం)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన వస్తే ప్రతిపక్షాలు కోరుతున్న అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉన్నతాధికారులతో రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులను తాము అసలు లెక్కలోకే తీసుకోవడం లేదని కోమటిరెడ్డి అన్నారు. "నేను హరీశ్ రావు, కేటీఆర్ మీద మాట్లాడను. కేసీఆర్ మాట్లాడితే మాట్లాడతాను. వీరు ఫ్లోర్ లీడర్లు ఏమీ కాదు. మాజీ మంత్రులు, ప్రస్తుతం ఎమ్మెల్యేలు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్ర పోషించామని, రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ తప్పుఒప్పులపై చర్చించాలంటే ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు రావాలని డిమాండ్ చేశారు.







# కేసీఆర్‌కు అస్వస్థత

మొదటి పేజీ తరువాయి...

ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి వైద్యులు, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు.

కొద్ది రోజుల క్రితం కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. కాగా అప్పుడు జనరల్ చెకప్‌లో భాగంగానే ఆసుపత్రిని సందర్శించారు.

కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం స్వల్ప అనారోగ్యంతో కేసీఆర్ యశోద ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ఆయనకు పరీక్షలు నిర్వహించారు.

### కేసీఆర్ ఆరోగ్యం పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న బండి సంజయ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తాను అడిగి తెలుసుకున్నట్లు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయనకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. అనారోగ్యం నుంచి బయటపడి, ఆయన వీలైనంత త్వరగా తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తన సందేశంలో వెల్లడించారు.

### కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై బులిటెన్ విడుదల

తాజాగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆసుపత్రి వైద్యులు బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఈ సాయంత్రం ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ఆయన శరీరంలో బ్లడ్ షుగర్ అధికంగా, సోడియం మోతాదు తక్కువగా ఉన్నట్లు ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నారు.

# మీనాక్షి ముందుకు కొండా దంపతులు

హైదరాబాద్ జూలై 3 (ప్రభాత ఉదయం)

తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు. తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, మురళీ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జ్ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు.



# కాటేదాన్ రబ్బర్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

## తప్పిన ముప్పు

బుద్వేల్, జూలై 3 (ప్రభాత ఉదయం) : కాటేదాన్ పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.నేతాజీనగర్‌లోని తిరుపతి రబ్బర్ మాట్స్ కర్మాగారంలో గురువారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది.రబ్బరు సామాగ్రి కంపెనీలో ఎక్కువగా నిలువ ఉండటంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి.దీంతో దట్టమైన పొగ చుట్టుపక్కల వ్యాపించడంతో స్థానికులు ఇండ్ల నుంచి భయాందోళనలతో రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం నుంచి కార్మికులు సురక్షితంగా బయట పడ్డారు.ఆ ప్రాంతంలో దట్టంగా నల్లటి పొగ వ్యాపించింది.ఈ విషయం కార్మికులు,స్థానికులు, వెంటనే అప్రమత్తమై పోలీసులు,ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.హుటాహుటిన సంఘటన నాలుగు ఫైర్ ఇంజన్లు చేరుకొని మంటలు ఆర్పటానికి తీవ్రంగా శ్రమించి



తిరుపతి రబ్బర్ మ్యాట్స్ కంపెనీ లో ఎగసి పడుతున్న మంటలు

మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు,డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి సంఘటనా స్థలానికి సందర్శించారు.ప్రమాద సమయంలో పరిశ్రమలో కార్మికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.పరిశ్రమలో కార్లలో ఉపయోగించే రబ్బర్ మ్యాట్లు తయారవుతాయని అధికారులు వెల్లడించారు.ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని అధికారులు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు


హైదర్ గూడ శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు

## ఘనంగా హైదర్‌గూడ నల్లపోచమ్మ దేవాలయంలో మండల పూజలు

బుద్వేల్,జూలై 3(ప్రభాత ఉదయం) అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీనల్లపోచమ్మ దేవాలయం మండల పూజ మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు.బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్,ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన యంత్ర ప్రతిష్టాపన,శిఖర ప్రతిష్టాపన చేసుకోని 41 మండలం పూరైన సందర్భంగా అమ్మవారి శిఖరానికి కుంభాభిషేకం,హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. నల్లపోచమ్మ దీవెనలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ పూజల్లో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




కారులో చెలరేగిన మంటలను ఆర్పుతున్న పెట్రోల్ బంకు సిబ్బంది

## కారులో చెలరేగిన మంటలు.. తప్పిన పెను ప్రమాదం

### ఊపిరి పీల్చుకున్న స్థానికులు..

బుద్వేల్,జూలై 03(ప్రభాత ఉదయం) ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన సుదర్శన్ తన క్విడ్ టిఎస్ 34-5920లో మైలార్‌దేవ్‌పల్లి నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు వెళ్తున్నాడు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలోని భారత్ పెట్రోల్ బంక్‌లో కారులో పెట్రోల్ పోసుకోని వెళ్తున్న క్రమంలో కారులోని ఎలెక్ట్రిక్ వైర్ లోనుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.వెంటనే ఈ విషయాన్ని గమనించిన పెట్రోల్ బంక్ సిబ్బంది నిప్పు నియంత్రణ యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సిబ్బంది అప్రమత్తతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# వేసిన పంటను తీసేయమనడం సరైనది కాదు

## కంపెనీలు, ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై2 (ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు విత్తన పత్తి పంటను వేసి నెలరోజులు దాటిందని వేసిన పంటను తొలగించమని రైతులను ఆర్గనైజర్లు బలవంత పెడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.... రైతులకు విత్తనాలను ఇచ్చింది ఆర్గనైజర్లు అయినప్పుడు రైతు ఎన్ని ఎకరాలు విత్తనాలు నాటుతున్నాడో ఆర్గనైజర్లకు ముందే తెలిసినా విత్తనాలు నాటేటప్పుడు ఏమనకుండా నెల రోజులు గడిచిన తర్వాత పంట తీసేయమని చెప్పడం సరైనది కాదని ఎకరాకు రెండు క్వింటాళ్లు మాత్రమే కొంటామని మిగతాది కొనము అని రైతులను భయపెట్టి పంట తీసి వేయిస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక్క ఎకరాకు రైతు 50 వేల రూపాయల దాకా పెట్టుబడి ఖర్చు పెట్టారని పంట తీసేసిన రైతులకు ఆ డబ్బంతా కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులతో విత్తన పంటను ఆర్గనైజర్లు బలవంతంగా తీసేయించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. పండిన విత్తనాలు మొత్తం కంపెనీలు కొనుగోలు చేసేటట్లుగా కంపెనీలను ప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ గద్వాల పర్యటన తర్వాత కూడ ఇలాంటి సంఘటనలు జరగటం రైతులను ఆర్గనైజర్లు భయభ్రాంతులకు గురి చేయటం చూస్తుంటే కంపెనీలపై ఆర్గనైజర్లపై ప్రభుత్వము గాని జిల్లా అధికార యంత్రాంగం గాని ఏమి చేయలేరని ధీమాతో ఆర్గనైజర్లు వ్యవహరిస్తున్నట్టుగా ఉన్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలోని విత్తనపత్తి పంటపై సమగ్రమైన




సమాచారం సేకరించాలని కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తన పత్తి పంట పండిస్తున్న రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ రైతులు రంగన్న, శివరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై3( ప్రభాత ఉదయం)ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు విద్యాశాఖలో అన్ని విభాగాలలోని మార్పులను, పురోగతిని వివరాలను పూర్తిగా విశ్లేషించుకొని తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, కొత్తగా భర్తీ అయిన ఉపాధ్యాయ ఖాళీలు, నాణ్యమైన విద్యాబోధన, ఉచిత యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు 100 శాతం హాజరుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమం సంబంధించిన రిపోర్టులు అప్డేట్ చేయించి సమర్పించాల్సిందిగా మండల విద్యాధికారులకు ఆదేశించారు. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పూటన్‌పల్లి, బస్వాపూర్, మిర్జాపూర్, ఏదులగూడెం గ్రామాల్లో నాలుగు ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి %ఖణ×ూజు%ం లో ఆధార్ నంబర్ నమోదు చేసి, అపార్ ఐడి జెనరేట్ చేయాలని సూచించారు. ఆధార్ కార్డు సమస్యల పరిష్కారానికి ప్రతి మండల విద్యాధికారి, ఈ.డి.యం. తో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ ఆధార్ నమోదు, సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేరేలా మండలాల వారీగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ అధికారికి ఆదేశించారు. వయోజన మహిళల కోసం ప్రత్యేకంగా (ఉల్లాస్ కార్యక్రమం ద్వారా) ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను అందరికీ అందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) కార్యక్రమాల లక్ష్యాలను చేరుకునేందుకు, స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామలలో ప్రచారం నిర్వహించి అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, అన్ని మండలాల విద్యాధికారులు,జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్

రాజేంద్రనగర్,జులై03(ప్రభాత ఉదయం) గండిపేట్ మండల కేంద్రంలో ఉన్న నిబంధనలు పాటించకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు.స్థానికంగా టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్,డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తున్నారని అన్నారు.ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే ధిక్కారంతో ఉన్న ప్రవేటు స్కూళ్లపైన చట్టపరమైన చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు.లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకు వెళ్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్,పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి,ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి రెడ్డి

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### కాంగ్రెస్ సభకు మహిళా శ్రేణులు భారీగా తరలి రావాలి: రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పుట్ట రమాదేవి రెడ్డి

రాజేంద్రనగర్, జూలై 3(ప్రభాత ఉదయం) గ్రామస్థాయి నుండి పీసీసీ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో తలపెట్టనున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఇటీవల రమాదేవి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా నియమించబడిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను స్థానిక పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా రమాదేవి కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుట్ట రమాదేవి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీ జ్యోతి, భీమ్ భారత్ లకు రమాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. బూత్ స్థాయి నుండి డివిజన్ స్థాయి శ్రేణులు పార్టీ సభను విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.



# కాంగ్రెస్ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రాజేంద్రనగర్,జులై03(ప్రభాత ఉదయం)గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.శుక్రవారం ఎల్బీ స్టేడియంలో సమ్మేళనంకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నట్లు తెలిపారు.రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు,భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలా ఆక్రమణలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదు

## బాలానగర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



కూకట్‌పల్లి, జూలై 3 (ప్రభాత ఉదయం) హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారుల బృందంతో కలిసి గురువారం బాలానగర్ లో పర్యటించారు. మొదట కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు స్వాగతం పలికాడు. బాలానగర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినాయకనగర్ కాలనీ లోని గడ్డి చేను స్థలాన్ని అనుకుని ఉన్న నాలాను పరిశీలించారు. నాలాను పరిశీలించడానికి వెళ్లే దారిని గేట్లు వేసి తాళాలు వేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గేటుకు వేసిన తాళంను పగలగొట్టండని రంగనాథ్ అధికారులను ఆదేశించారు. ఆనంద్ రెడ్డి అనే వ్యక్తి హుటాహుటిన వచ్చాడు. గేటుకు తాళం వేయడం సరికాదని హెచ్చరించాడు. తాలాలు తీసి లోపలికి వెళ్ళి నాలాను కబ్జా చేసిన దాన్ని గమనించారు. నాలా అద్దం ఎంత ఉండాలో మొత్తం లెక్కల ప్రకారం చూసి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. గడ్డి చేనులో పోసిన మట్టిని మొత్తం తీసి వేయాలని, వినాయకనగర్ గడ్డి చేను నాలా ఆక్రమణ కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాలు, కాలనీలు ఏమిటని అడిగారు. అక్కడి నుండి కళ్యాణినగర్ చివరి ప్రాంతాలను సందర్శించాడు. నాలా మొట్ట మొదటి నుండి ప్రవహిస్తున్న తీరును పరిశీలించారు. స్థానిక ప్రజలు, నేతలు భారీ వర్షాలకు వరద నీటితో ముంపునకు గురయ్యే మొదటిది కళ్యాణినగర అనివివరించారు. సాయినగర్ లోని సాయిబాబా ఆలయం వద్ద కూడా నాలా ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నాలా ఉన్న ప్రాంతం ఎక్కడైతే ఖాళీ స్థలం ఉందో మొదట అక్కడ ఆక్రమణలను తక్షణే తొలగిస్తామని అన్నారు. నాలా లోపల స్టీల్ ను సైతం మొదట తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. వారం రోజుల్లో స్థానిక కాలనీ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తామనున్నారు. డ్రోన్ కెమెరాతో నాలా మొత్తం పొడవునా విడియో తీసి చిత్రీకరిస్తామని అన్నారు. నాలా ఆక్రమణలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేనిది స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్, జెల్లా శివ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.2000 నోట్ల మార్పునకు అవకాశం

## ఒక్కసారి రూ.20 వేల మాత్రమే..



హైదరాబాద్,జులై03(ప్రభాత ఉదయం) కేంద్ర ప్రభుత్వం రూ. 2,000 నోట్ల ఉపసంహారణ అనంతరం ఇంకా ఎవరి వద్ద అయినా ఆ నోట్లు మిగిలి ఉంటే వాటిని మార్చుకునే అవకాశం రిజర్వ్బ్యాంక్ ఆఫ్ ఇండియా తపాలాశాఖ ద్వారా కల్పించింది.

-పంపిణీ విధానం..

ఇండియా పోస్ట్ లేదా ఇన్సూర్డ్ రిజిస్టర్ పోస్టు ద్వారా పంపాలి.

-పరిమితి..

ఒక్కసారి రూ. 20 వేల వరకు మాత్రమే పంపవచ్చు..

-ఎక్కడికి పంపాలి.

ఆర్బీఐ నిర్ధారించిన ఏదైనా ఆర్బీఐ క్యారాలయానికి మాత్రమే పంపాలి (మనకు హైదరాబాద్ లో ఉంది)

-ఇన్సూరెన్స్ తప్పనిసరి..

పంపే రూ. 2000 నోట్ విలువకు సరిపడే రీతిలో ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.

-తీసుకునే పోస్టాఫీసులు.. జిల్లా హెడ్ పోస్టాఫీసులు,సబ్ పోస్టాఫీసుల్లో మాత్రమే ఈ సౌకర్యం ఉంది.బ్రాంచి పోస్టాఫీసుల్లో లేదు. డబ్బులు పంపే వ్యక్తికి సంబంధించి బ్యాంకు అకౌంట్ నెంబరు,ఐఎఫ్ఎస్ సీ కోడ్,నోట్ల సీరియల్ నంబర్లు, సంబంధిత అప్లికేషన్ ఫారంలో నింపి పంపాలి.



# కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 3 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మూసాపేట్ లోని ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వర్షాకాలం వరదలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించాలని సూచించారు.



# ప్రజా సమస్యల సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మల్కాజిగిరి, జూలై 3(ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగరావు కాలనీవాసులు బోర్వెల్ రిపేర్ చేయించాలని సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంటు కన్వర్షన్ చేయించాలని. కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించాలని. త్రాగునీరు కోసం బూస్టర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమినుద్దీన్ కాలనీవాసులు వెంకట్ రెడ్డి, గణేష్, అంజయ్య, కిషోర్, వేణు, రాజు, పృథ్వి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడండి

## ప్రభుత్వ భూముల పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, జూలై 3(ప్రభాత ఉదయం) ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుంచి కాపాడండని స్థానిక ప్రజలు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి కోరారు.గురువారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వభూముల పరిరక్షణ, ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి కార్పొరేటర్లు, సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు అన్నికబ్జాలకుగురవుతున్నాయని కబ్జా కోరల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, లైబ్రరీలు, నవోదయ స్కూల్, డిగ్రీ కాలేజ్ , సబ్ స్టేషన్ల లకు భూములుకేటాయించాలని. ఎన్నో ఏళ్లుగా ఉన్న యు ఎల్ సి (అర్బన్ సీలింగ్ ల్యాండ్) సమస్యలను పరిష్కరించాలని. భూధాన్ ల్యాండ్ ను ప్రజలకుఅవసరమయ్యే విధంగా ఆట స్థలం, స్టేడియం స్థలాలకు గాని ఉపయోగించాలని. అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ఫ్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని. మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని సహకరించడం లేదని కలెక్టర్ గారికి స్పష్టంగా చెప్పడం జరిగిందని తెలిపారు.అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15 %వ్థ% ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు కేటాయించి ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పటివరకు కేటాయించలేదని.కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు.పార్కు స్థలాలు అన్యక్రాంతం అవుతున్నాయని ఉదాహరణకు సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య సరిహద్దులు సూచించకపోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని , ఎ.డి. సర్వే చేయించాలని.ఇంతవరకు మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయించలేదని.ఎక్కడ బ్లూ షీట్లు ఉంటే అక్కడ కబ్జాలకు ప్రభుత్వ స్థలం గురి అవుతుందని దాని నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాల్సి వస్తుందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కబ్జాకోర్లకు వెన్నుదన్నుగా నిలవద్దని సూచించారు. మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలు అన్యాక్రాతం కాకుండా చూడాలని అక్కడ ఏర్పాటు చేసిన గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఎత్తివేయాలని.ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తెలిపారు. మధుర నగర్, మల్లికార్జున్ నగర్లలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న యు ఎల్ సి ల్యాండ్ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా జీవో 118 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని.మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని.సర్వేనెంబర్ 223 అంతయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని.అల్వాల్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ నెలకొల్పాలని. సర్వేనెంబర్ 27 కౌకూర్ తెట్లాకుంట కుంట చెరువు కబ్జా గురి కాకుండా పరిరక్షించాలని.మచ్చ బొల్లారం సర్వేనెంబర్ 91 లో ఒక ఎకరం 10 గుంటల దేవాదాయ శాఖ స్థలంలో శ్రీ బాలాజీ రాధాకృష్ణ దేవాలయం (మఠం) స్థలంను లీజ్ కు ఇవ్వకుండా కళ్యాణ మండపం నిర్మించాలని మన ఊరు మనబడి కార్యక్రమాలకు అభివృద్ధి పరచాలని అంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పై విషయాలను ఎమ్మెల్యే గారు వినతి పత్రాలను అందజేస్తూ కలెక్టర్ కి సవివరంగా వివరించారు. అందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, శోభన్ బాబు, ఉస్మాన్, నేమూరి శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, రమేష్, శ్రీనివాస్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వంశీ, బాలకృష్ణ, మోసిన్, లక్ష్మణ్ యాదవ్, పవన్, ఉష, మారుతి ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, అరుణ్ కుమార్, లియోనార్డ్, వివిధ కాలనీ ,బస్తీ వాసులు, కుల సంఘాల నాయకులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జే.మల్లేశం

కొత్తకోట, జూలై 3(ప్రభాత ఉదయం) విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని వనపర్తి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జే. మల్లేశం అన్నారు.గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మితంగా తనిఖీ చేశారు. వసతి గృహం లోని వంటగదిని, విద్యార్థుల నివాస గదులను, ఆహార పదార్థాలను భద్రపరచు గదులను, విద్యార్థుల నూతన ప్రవేశపక్రియ రిజిస్ట్రేషన్ లను వర్షాకాలంలో వసతి గృహంలో విద్యుత్ అంతరాయాన్ని అధిగమించేందుకు నూతనంగా ఇన్వర్టర్ లను అమర్చిన గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ...విద్యార్థుల కు నాణ్యవంతమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్.సంతోష్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.



# మెకానిక్ డాక్టర్‌తో సమానం

## తహసిల్దార్ జ్యోతి

అయిజ, జూలై 3(ప్రభాత ఉదయం) మెకానిక్ డాక్టర్‌తో సమానం" అని ఒక మెకానిక్ ఒక వైద్యుడు ఇద్దరూ ఏదైనా వ్యవస్థలో సమస్యలను గుర్తించి, పరిష్కరించడంలో నైపుణ్యం కలిగి ఉంటారని,. ఒకరు భౌతిక శరీరాలను మరమ్మత్తు చేస్తే, మరొకరు యంత్రాలను మరమ్మత్తు చేస్తారని అయిజ తహసీల్దార్ జ్యోతి అన్నారు. ప్రపంచ టూ వీలర్ మెకానిక్ దినోత్సవం సందర్భంగా గురువారం అయిజ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయిజ తహసీల్దార్ జ్యోతి మెకానిక్ దినోత్సవ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మెకానిక్ల పాత్ర కీలకం అని, ప్రతి మనిషికి వాహనం అత్యవసరం అని. వాటికి సాంకేతిక సమస్య తలెత్తితే మెకానికుల పనితనంతోనే ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వాహనానికి డాక్టర్ల లాగా కీలకపాత్ర మెకానిక్ లదే అని సమర్థవంతమైన మెకానికులు సమాజానికి ఎంతో అవసరం అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. మెకానిక్ ల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అయిజ ఎస్సై శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు షే క్షావలి ఆచారి,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు భగత్ రెడ్డి, ఐజ పట్టణ టు వీలర్ మెకానిక్ అధ్యక్షులు సుధాకర చారి,ప్రధాన కార్యదర్శి బీచ్‌పల్లి,ఉపాధ్యక్షులు దేవరాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సభను విజయవంతం చేయండి

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై3 (ప్రభాత ఉదయం)ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో నేడు (శుక్రవారం) హైదరాబాద్ ఎల్ బీ స్టేడియంలో గ్రామ శాఖ అధ్యక్షులతో నేరుగా నిర్వహించు సమావేశ సభనయ విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో పేద వాడికి ఇండ్లు, ఒక్క రేషన్ కా ర్డు కూడా ఇవ్వలేని దుస్థితితో రా ష్ట్రాన్ని కేసీఆర్ పరిపాలించారన్నా రు. రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా రై తులందరికీ ఏకకాలంలో రైతు భ రోసా అందించి, మరోసారి రైతులు, పేద ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తోందని అన్నారు. గ్రామ స్థాయి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది తొలిసారన్నారు. గ్రామశాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు ఏఐసీసీకి తెలిపారు. ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే పర్యటన సందర్భంగా గ్రామ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో నేరుగా సంభాషిస్తారని, ఈ సమావేశం భారతదేశం అంతటా ఇలాంటి కార్యక్రమాలకు నాంది పలుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గద్వాల జిల్లాలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ బాధ్యులు మహిళా విభాగం నాయకురాలు,తదితరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నీల్లి శ్రీనివాసులు నాయకులు ఎంసీ నల్లారెడ్డి, ఇసాక్, గౌస్,శ్రీనివాసులు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, షేక్షావలి ఆచారి, శెట్టి ఆత్మకూరు లక్ష్మన్, రవి, తదితరులు పాల్గొన్నారు